ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 27 నవంబరు, 2024 | పేజీలు :07

## సమయపాలన పాటించని ఎక్సైజ్ అధికారులు...



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఎక్సైజ్ అధికారులు, అధికార దర్పినియోగం కి పాల్పడుతున్నారు, జగిత్యాల జిల్లా, మెట్ పల్లి ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో 6 మండలాలు ఉన్నాయి, మెట్ పల్లి పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం మంగళవారం ఉదయం 9 గంటలు అయిన కూడా తాళం వేసి ఉండడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసున్నారు, సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కార్యాలయం సిబ్బంది ఇష్ట రాజ్యాంగ విధులను నిర్వహిస్తున్నారు. ప్రజా పక్షం విలేకరి చరవాణి ద్వారా వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చేప్తూ చేతులు దులుపుకుంటున్నారు. సమయపాలన పాటించని ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది పై జిల్లా, ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఇడి జాడేది...?

# విచారణ జరుగుతుందా..!!

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** యు బిట్ కాయిన్ అంటే చాలు నిర్మల్ లో హల్చల్..క్లాసులు చెప్పే పంతుల్లకు కాసుల పంట..ఆ పంటపై మేకల మంద..ఆ మందపై మరో నింద..అదేనోయ్ ఈడి అరా..? ఏది మరి విచారణ జాడ..? నిర్మల్ జిల్లా కేంద్రంలో యు బిట్ క్రిప్టో కరెన్సీ చర్చ జరగని రోజు అంటూ లేదు.ప్రధానంగా ఇందులో అధికార పార్టీ కీలక నేత పాల్గొని కేసును తారుమారు చేశారని ప్రచారం కూడా జరిగింది.అనాటి నుండి కొన్ని ప్రకటనలు కూడా సోషల్ మీడియాలో హల్చల్ చేశాయి నిర్మల్ కు ఈడి వస్తుదంటూ ప్రచారం జరిగింది.అనేక మీడియా ప్రచారాలు కూడా చేశారు.కానీ అసలు కథ ఏంటి..?అంతు చిక్కని వైనం..అరెస్టు చేయాల్సిన వారిని అరెస్టు చేయకుండా నామమాత్రంగా కొందరిని మాత్రమే అరెస్టు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపణలు కూడా లేకపోలేదు.పోలీసుల తప్పిదమా లేక రాజకీయ నాయకుల తప్పిదమా అనేది అంతుచిక్కకపోవడం ఈడి కూడా విచారణ చేపట్టకపోవడం జిల్లా ప్రజలు అయోమయానికి గురవుతున్నారని చెప్పాలి.కోట్ల రూపాయలు చేతులు మారితేనే ఈ కేసు నిశ్శబ్దంగా ఉండిపోయిందని కొందరు ఇప్పటికే గుసగుసలాడుతున్నారు.ప్రధానంగా కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు కోట్ల రూపాయలు పెట్టి సంపాదించుకున్నారని వారిని రక్షించేదుకు అ అధికార పార్టీ నాయకుడు కీలకంగా వ్యవహరించి ఆ కేసు నుండి తప్పించి,ఆ కేసును పక్కదో పట్టించారనే ప్రచారం కూడా లేకపోలేదు.అసలు ఆ నాయకుడు ఎవరో..అరెస్ట్ అయిన ఆ 8 మంది ఉద్యోగస్తులకు బేల్ మంజూరు అయినట్లేనా..? అయితే విచారణ ఏరకంగా జరుగుతుంది.అలా ఎన్నో అనుమానాలు..! 200 మంది యూ బిట్ కాయిన్ లో పెట్టుబడి పెట్టారని కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆర్థిక నేరమే అంటూ కొంతమందిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే.ఆర్థిక నేరమంటే ఏ రకంగా జరుగుతుంది.బ్యాంకు లావాదేవీల ఆధారంగా అరెస్టు చేశారా..? ఏ ఆధారం ప్రకారం అరెస్టు చేయాల్సిన అవసరం వచ్చింది.అనేక ప్రశ్నలను ప్రజలు సంధిస్తున్నారని చెప్పాలి.ఒకప్పుడు జిల్లా నే కుదిపేసిన యు బిట్ కాయిన్స్ ఇప్పుడు ఎందుకు నిశ్శబ్దంగా ఉండిపోయింది.అనేదే అనుమానాలు..?వీటన్నిటికీ సమాధానం చెప్పాల్సింది ఈడి విచారణ జరుగుతుందని అనుకోవాలా..?లేక ముగించిందని మురిసిపోవాలా అనేదే ప్రశ్న.. విచారణ అనేది ఎలా జరుగుతుందో తెలియదు కానీ ముగించిందని ప్రచారం మాత్రం జరుగుతుంది నిజం..ముగిస్తే ఆర్థిక నేరం చేసిన వారిపై చర్యలు లేనట్లే అయితే అరెస్టై ఉద్యోగాలు కోల్పోయిన వారి పరిస్థితి ఏంటి..? రాజ్యాంగం ప్రకారం అనుమతి లేకుండా విదేశీ సంస్థలో పెట్టుబడి పెట్టి దోపిడీకి పాల్పడుతున్న వ్యక్తులను ఆర్థిక నేరాల కింద అరెస్టు చేయాల్సిందే కానీ ఎంత మంది ఈ నేరానికి పాల్పడ్డారు.ఎందుకు అరెస్టు చేయలేకపోయారుచ,అరెస్ట్ అయిన వారి పరిస్థితి ఏంటి వీటన్నిటికీ సమాధానం చెప్పాల్సింది ఎవరు..? క్వశ్చన్ మార్క్ గానే మిగిలిపోయింది.




**యు బిట్ కాయిన్లో ఉపాధ్యాయుల ముఖ్యపాత్ర..**

గతంలో నిర్మల్ జిల్లాకు ఈడి అధికారులు వస్తున్నారనే వార్త ఉపాధ్యాయ వర్గాలలో అలజడి సృష్టించింది.ప్రధానంగా ఉత్తమ అవార్డు పొందిన వారే యు బిట్ కాయిన్ లో పెట్టుబడులు పెట్టారని.జిల్లా విద్యాధికారి పాత్ర కూడా ఉందని ప్రచారం జరగడంతో విద్యా శాఖలో అలజడి మొదలైంది.ఇప్పటికి మాత్రం విద్యాశాఖలో అదే అలజడి కొనసాగుతుంది.ఆ విద్యాధికారి బదిలీపై వెళ్లిపోవడంతో కొత్తగా వచ్చిన విద్యాధికారి యు బిట్ కాయిన్ లో పెట్టుబడి పెట్టిన వారిని ఎలా ఎదుకుకోగలరో...ఉద్యోగ సంఘాల రాజకీయం,అక్రమ డిప్యూటేషన్ల విషయంపై చర్యలు తీసుకుంటాడా..? సమస్యను అంతటితోనే ముగిస్తాడా అనేదే చర్చ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఖానాపూర్,కడెం,పెంబి మండలాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొందరు ఇప్పటికే సరిగా పాఠశాలకు హాజరు కావడం లేదనేది.తెలుస్తుంది.ఎవరిని ఎప్పుడు ఏరకంగా అరెస్టు చేస్తారనే భయం కూడా ఉందని చెప్పాలి.అసలు సమస్య గతంలో ఉన్న డీఈఓ నిర్లక్ష్యం కారణంగానే విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా జరిగిందని ఆరోపణలు లేకపోలేదు.మరి విద్యా వ్యవస్థ గాడిన పడుతుందా గతంలాగే కొనసాగుతుందో చూడాలి.

**విచారణ జరుగుతుందా లేదా అనేది ఈడినే అడగండి జిల్లా ఎస్పి..**

యు బిట్ కాయిన్ క్రిప్టో కరెన్సీ పై జిల్లా ఎస్పీని సమాచారం అడిగితే ఏదైనా అడగాల్సి ఉంటే ఈడి వస్తున్నారన ప్రచారం చేసింది కూడా మీడియానే కదా అని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల అన్నారు.ఏ సమాచారమైనా ఈడీని మాత్రమే అడిగి తెలుసుకోవాలని పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారికి కూడా బెయిల్ వచ్చింది లేదా అనేది నాకు తెలియదని ఆ కేసు దర్యాప్తు బైంసా ఏఎస్పీ చూస్తున్నారని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పేర్కొన్నారు.

## ఇతరదేశాలకు భారతదేశ రాజ్యాంగం ఆదర్శణీయం

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వి.నరేందర్‌రెడ్డి**

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** భారత రాజ్యాంగానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇతర దేశాలకు భారతదేశ రాజ్యాంగం ఆదర్శనీయమని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్‌రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో పాల్గొని మాట్లాడారు. భారతరాజ్యాంగంలోని విషయాలు భారతదేశ అభివృద్ధికి ఎనలేని సహాయం చేస్తుందని, అభివృద్ధికి మార్గాలు చూపెడుతున్నదని చెప్పారు. దేశంలోని పలు అంవాలు రాజ్యాంగ హితమైనవని, అదే విధంగా ప్రభుత్వాలు సైతం రాజ్యాంగంలోని విషయాలు అనుసరిస్తూ వారి పరిపాలన కొనసాగిస్తున్నారని, తద్వారా భారత రాజ్యాంగం యొక్క విశిష్టత తెలుస్తుందని చెప్పారు. భారతదేశానికి రాజ్యాంగం ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చినందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు భారతదేశ ప్రజలు ఎంతగానో రుణపడి ఉండాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసి ఆదర్శంగా నిలవాలని కోరారు. శాసనమండలి ఎన్నికలలో ప్రతి అర్హుడైన పట్టభద్రుడు రాజ్యాంగంలో నిర్దేశింపబడినటువంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. అదే విధంగా మొదటి దశలో ఓటరుగా నమోదు చేసుకోనటువంటి పట్టభద్రులు రెండవ దశలో నమోదు చేసుకుని తనకు మద్దతు తెలపాలని కోరారు. వేడుకలలో బాగంగా పలువురు విద్యావేత్తలను, ప్రతినిధులను ఘనంగా సన్మానించి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.







విజయ డెయిరీ బిల్లులు

## తక్షణమే చెల్లించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండల కేంద్రంలోని విజయ పాల దేరీ నిర్వాహకులు మంగళవారం ధర్నా చేపట్టారు. ప్రతి నిత్యం ప్రతి ఇంట్లో చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు పాలు లేనిది రోజు గడవదని అలాంటి పాలతో సెంటర్ నిర్వాహకులకు ప్రభుత్వం బిల్లు చెల్లించకుండా బాధ పెడుతుందన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విజయ డేరీ బిఎంసియు మందుపాల కేంద్రాల సెంటర్ నిర్వాహకులు ధర్నా నిర్వహించి మాట్లాడారు. మూడు నెలలుగా డేరీ పాల బిల్లులను చెల్లించక మొత్తం ఐదు బిల్లులు అయినప్పటికీ ఇప్పటివరకు పాల బిల్లులు చెల్లించలేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోతే గేదెకు దానకు, తౌడుకు ఎలా భరించాలని రైతులు నిర్వాహకులను ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం దిగి వచ్చి గత ఐదు నెలల బిల్లులను పాల నిర్వాహకులకు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సంజీవ్, రాజారెడ్డి, లింగం, గణేష్, నరేందర్, శేఖర్, మానస, శ్రీకాంత్, సాయిలు, సుభాష్, రవీందర్, పవన్, సుదర్శన్, సత్యనారాయణ, గంగాధర్, దాసు, రవి పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం

### జైనూర్ ఎంపిడిఒ సుధాకర్



**ప్రజాపక్షం/ జైనూర్:** ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని జైనూర్ ఎంపిడిఒ సుధాకర్ అన్నారు. మంగళవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిఒ మోహన్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని, ఓటర్లు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి చిర్లే లక్ష్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్‌లు ఉన్నారు.

## బాన్సువాడ రానున్న రాష్ట్ర నాయకులు



**ప్రజాపక్షం/బాన్సువాడ:** తెలంగాణ రా ష్ట్రాన్ని సాధించేందుకు అన్ని వర్గాలతో కలిసి ఉద్యమించిన మా జీ ముఖ్యమంత్రి కెసిఆర్ దీక్ష చేపట్టడంతోనే ఉద్యమ ం ఉవ్వెత్తున లేసిందని, కెసిఆర్ దీక్షతోనే రాష్ట్రం సిద్ధించిందని మునిసిపల్ వైస్‌చైర్మన్ జుబేర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుదవారం బాన్సువాడ పట్టణానికి బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ రానున్నారని కార్యకర్తలకు దీక్ష దివస్ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. కార్యకర్తలు నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## భారత రాజ్యాగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

### ప్రేమేందర్



**ప్రజాపక్షం/తలమడుగు:** భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని తలమడుగు మండల బ్లూ బీమ్ యూత్ అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమేందర్ అన్నారు.తలమడుగు మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని,భరత రాజ్యాంగం చిత్రపటానికి,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రేమేందర్,అశోక్ ప్రసాద్ ,రామన్న,సురేష్,గంగన్నగోపిఅఖిల్,పాల్గొన్నా రు.

## విజయోత్సవాల కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం పనులు

**ప్రజాపక్షం/సారంగాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడాది అవడంతో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం పనులు మండలంలోని ఆయా గ్రామాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపిఒ శ్రీనివాస్ మాట్లాడుతూ పనులు మార్చి 31 లో పూర్తి చేయవలసి ఉంటుందని,రైతుల వ్యక్తిగత పనులు పశువుల పాక,గొర్రెల పాక,నర్సరీ,ఇంకుడు గుంతలు ,కమ్యూనిటీ ఇంకుడు గుంతలు,రోడ్ల నిర్మాణం,పండ్ల తోటల పెంపు వంటి పనులు ప్రారంభం చేయాలని ఎంపిడిఒ లక్ష్మి కాంతారావు తెలిపారు.అనంతరం బొరిగాం,భీరవెల్లి గ్రామంలో పశువుల పాక నిర్మాణం పనులు ఎంపిడిఒ



ప్రారంభం చేయటం జరిగినది ఇట్టి కార్యక్రమంలో డిపిఒ శ్రీనివాస్,ఎంపిఒ అజీజ్ ఖాన్,ఎపిఒలక్ష్మారెడ్డి,ఎపిఎం మాధురి టిఎ రోజా,పోశెట్టి పంచాయతీ కార్యదర్శులు స్వయం సహాయక సంఘాలు పాల్గొన్నారు.

## విద్యార్థిని మృతికి కారణమైన వారిని సస్పెండ్ చేయాలి

### టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్

**ప్రజాపక్షం/మంచిర్యాల :** విద్యార్థిని శైలజ మృతికి కారణమైన వార్డెన్, సంబంధిత జిల్లా అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి, విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గత నెల ఫుడ్ పాయిజన్ జరిగి అనేక మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారని, అందులో శైలజ అనే విద్యార్థిని 25 రోజుల పాటు హైదరాబాద్ ఆసుపత్రిలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృత్యువాత పడటం బాధకారం అని అన్నారు. విద్యార్థిని మృతికి కారణమైన వార్డెన్, జిల్లా గిరి



జన సంక్షేమ శాఖ అధికారులను విధుల నుండి తొలగించాలని, జిల్లా గిరిజన అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని చనిపోయిందని ఆరోపించారు. విద్యార్థిని మృతి పట్ల ప్రభుత్వ తక్షణమే స్పందించి విద్యార్థిని కుటుంబానికి 30 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, జిల్లాలో మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అరుణ్, కళ్యాణ్ కుమార్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత స్థాయి చేరాలి

### అనంతారం గల్ఫ్ మిత్రా బృందం

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని అనంతారం గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో అనంతారం గల్ఫ్ మిత్రా బృందం అధ్వర్యంలో స్కూలు పిల్లలకు స్కూలు యూనిఫామ్స్ ను మంగళవారం రోజున పంపిణీ చేశారు. పేద, ధనిక అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని, ఎవరు కూడా చదువును నిర్లక్ష్యంగా తీసుకోకూడాదని కష్టపడి చదువుకుని మన తల్లితండ్రులకు, మనం పుట్టిన ఊరికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎవరైనా చదువుకునే పిల్లలకు ఆర్థికంగా సోమతలేని లేదని తమ దృష్టికి తీసుకువస్తే అనంతారం గల్ఫ్ మిత్రా బృందం ఆద్వర్యంలో ఆర్థికంగా సహాయం చేసి ఉన్నత చదువుకు తమ వంతు సహకారం అందిస్తామని, పిల్లలకు స్కూలు యునిఫామ్స్ అందించడం చాలా ఆనందంగా ఉందని



అనంతారం గల్ఫ్ మిత్రా బృందం వారు తెలిపారు. అలాగే స్కూలు పిల్లలకు యునిఫామ్స్ అందించిన అనంతారం గల్ఫ్ మిత్రా బృంద సభ్యులు బత్తిని మనోజ్, నారవేని చందు, తుపాకుల నరేష్, చేని నాగరాజ్, చిలువేరి మల్లేష్, ఊరడీ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లి తండ్రులు, గ్రామ నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.

## ఈనెల 27, 28 తేదీల్లో బాల వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్:** జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించే జిల్లా స్థాయి ఇన్స్‌పైర్ మనాక్, బాల వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా నియమించిన కమిటీల వారు అంకితభావంతో కృషిచేసి విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనల సన్నాహక సమావేశాన్ని మంగళవారం ఈ పాఠశాలలో వివిధ కమిటీల బాధ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 108 ఇన్స్‌పైర్ మనిక్ ప్రాజెక్టులు, 200 పైగా బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నట్లు తెలిపారు. సుమారు 400 మంది జిల్లాలోని విద్యార్థులు, గైడ్ టీచర్లు తమ ప్రాజెక్టులతో పాల్గొని నూతన ఆవిష్కరణలను ప్రదర్శించనున్నట్లు వివరించారు. ఇందుకు అవసరమైన భోజన వసతి, అకామిడేషన్ , నీటి వసతి కల్పించే విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా శ్రద్ధ వహించాలని సంబంధిత కమిటీల వారిని కోరారు. విద్యార్థులకు గైడ్, టీచర్లకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, స్థానిక ఎంఇఒ ఆర్. సుభాష్, జిల్లాలోని ఎంఇఒలు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

## సెపక్ తక్రా ఉపాధ్యక్షుడికి సన్మానం

**ప్రజాపక్షం/రామగిరి :** సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపికైన పూదరి సత్యనారాయణ గౌడ్ ను మంగళవారం బిఆర్ ఎస్ మండల నాయకులు శాలువా




పూలమాలలతో సత్కరించారు. సెపక్ తక్రా క్రీడాభివృద్ధికి కృషి చేయడంతో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. మండల బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ కన్వీనర్ తాటికొండ శంకర్, రామగిరి బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, సెంటినరికాలనీ బిఆరెస్ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయి, నాయకులు గుర్రం లక్ష్మి మల్లు, బొల్లెపల్లి శంకర్ గౌడ్, ఎలాబోయిన మూర్తి, రాజకుమార్, శంకర్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన నాలుగు చెక్కులను బిజెపి నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలోని చిన్నుబాయి, భూదేవి, సాయమ్మలకు మంజూరైన చెక్కులను మండల బిజెపి ఎస్‌టి మోర్చా అధ్యక్షులు మల్లయ్య, యువమోర్చా నాయకులు పిస్క కుశల్, రమేశ్ పంపిణీ చేశారు.

## వ్యాక్సినేషన్‌పై సర్వే నిర్వహించాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ హరీష్

**ప్రజాపక్షం/తలమడుగు:** వ్యాక్సినేషన్ పై ఇంటింటి సర్వే నిర్వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ హరీష్ అన్నారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్లకు హెల్త్ అసిస్టెంట్లకు ఆశ వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వైద్యులు డాక్టర్ హరీష్ మాట్లాడుతూ..మండలంలోని ప్రతి ఇంటింటికి సర్వే నిర్వహించి పాఠశాల విద్యార్థులకు గర్భవతులకు వాక్సినేషన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నిర్మల,యశోద లీల హెచ్ ఈ చిన్నయ్య ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు ఎంఎల్‌హెచ్పీలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ శిబిరం

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలోని జై శెట్టి రాంవెల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం అయిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే.ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ యాకూబ్ పాషా ఎన్.ఎస్.వి సర్జన్ గా పాల్గొని 36 మందికి పిల్లలు కాకుండా వేసెక్టమి ఆపరేషన్ (ఎన్.ఎస్.వి కోత కుట్టు లేని) కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగినదని తెలిపారు. లబ్ధిదారులు ఎక్కువగా వస్తున్నందున మరిన్ని కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఒకరు లేదా ఇద్దరు పిల్లలు కలిగ్గిన తర్వాత వెంటనే వేసెక్టమీ ఆపరేషన్ చేయించ్చుకున్నట్లయితే చిన్న కుటుంబం చీకూ చింతలేని కుటుంబంగా మెలగొచ్చని , ఆర్థికంగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ మరియు కుటుంబ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ.శ్రీనివాస్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక సమస్యల పట్ల విద్యార్థులకు అవగాహన




**ప్రజాపక్షం / చందుర్తి :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం జిల్లా మానసిక వైద్య నిపుణులు డా.ప్రవీణ్ చే మానసిక సమస్యల పట్ల అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఫోన్లు,టివిల వల్ల మానసిక సమస్యలు పెరుగుతాయని విద్యార్థులు యోగ,క్రీడ వల్ల మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చాన్నారు.మానసిక సమస్యలతో బాధపడేవారు టెలిమాస్ టోల్ ఫ్రీ నం. 14416 ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీ.. గొర్రెల మృతి



ప్రజాపక్షం/ముత్తారం : ద్విచక్ర వాహనం ఢీకొని నాలుగు గొర్రెలు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లోని ముత్తారం,పెద్దపల్లి ప్రధాన రహదారి అయిన పారుపల్లి గ్రామం వద్ద చోటుచేసుకుంది. సోమవారం ముత్తారం నుండి పారుపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద ఓవర్ స్పీడ్ తో వెళుతున్న ద్విచక్ర వాహనం గొర్రెల మందపై దూసుకెళ్లడంతో నాలుగు గొర్రెలు మృతి చెందినట్లు తెలిసింది. గొర్రెల మృతి పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించిన అనూషకు సన్మానం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని చైర్మన్ రాజరెడ్డి అన్నారు. మోర్తాడ్ మండలం ధోన్‌పాల్ గ్రామానికి చెందిన పర్స అనూష రెవెన్యూ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించటంతో మంగళవారం గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో రాజారెడ్డి, సిబ్బంది నరేష్‌రెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్ పాఠకులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కులు, చట్టాలు, బాధితుల నష్టపరిహారం, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ఎఎస్ఐ మృతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్‌లోని సిసిఆర్‌బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై టి.రామస్వామి ఈ నెల 17న ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దురదృష్టవశాత్తు తొమ్మిది రోజుల అనంతరం చికిత్స పొందుతూ మంగళవారం ఉదయ ఆయన మృతి చెందారు.

## గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే



ప్రజాపక్షం/కోటగిరి:రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడంతో పాటు రైతులకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పోచారం ప్రారంభించారు. పొతంగల్ మండలం టాక్లీ గ్రామం వద్ద టాక్లీ నుంచి సోలంపాడ్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. రుద్రూర్ మండలం అంబం గ్రామ పంచాయతీ లక్ష్మీ పూర్ క్యాంపు నుంచి అక్బర్ నగర్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం మాట్లాడుతూ..నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఇంకా ఎంతమంది సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారు ఉంటే పేర్లు ఇవ్వాలని, వారికి ఇండ్లను మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ అగ్రో ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్, సబ్ కలెక్టర్ వికాస్ మహోతో, వర్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేష్ బాబా, కోటగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంత రావు, నాయకులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణపై తగు చర్యలు తీసుకోవాలి

### జిల్లా పశువైద్యాధికారి సురేష్ కుమార్



ప్రజాపక్షం /సిర్పూర్ టి :పశు రైతులు పశు సంరక్షణపై తగు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల బారినపడకుండ వైద్యుల వద్దకు తీసువచ్చి వారి సూచనల మేరకు చికిత్స, మందులు అందించాలని జిల్లా పశువైద్యాధికారి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం సిర్పూర్ టి మండల కేంద్రంలోని పశు ఆసుపత్రిని జిల్లా పశువైద్యాధికారి సురేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోనవెల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ, గ్రామాభివృద్ధి సంస్థ ద్వారా పెర్టిలిటి క్యాంపు నిరహించడం జరిగిందని, ఈ క్యాంపులో ఆవులకు గేదెలకు సూది పరీక్షలు నిర్వహించి గర్భకోశ వ్యాధి ఉన్న వాటికి చికిత్స అందించామని, దూడలకు నట్టల మందులు తాగించడం జరిగిందన్నారు. ఈ క్యాంపులో 109 ఆవులు, 35 గేదెలు, 18 లేగదూడలు, 56 ఎద్దులు, 29 మేకలు మొత్తం 247 పశువులను పరిక్షించి చికిత్స చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం పశువైద్యాధికారి భవిత మాట్లాడుతూ పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలు మాత్రమే పుడుతాయని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవిత గోపాల మిత్ర సూపర్ వైజర్ చిపెల్లి, రమేష్ గోపాల మిత్రులు చిపెల్లి, భాస్కర్, ఎమూర్ల, రాజేశ్వర్, డోంగ్రే ప్రకాష్, జూండి, నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### డీఎల్ఎస్ఎ సెక్రటరీ సౌజన్య




ప్రజాపక్షం/తలమడుగు :భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో న్యాయ వ్యవస్థ,చట్టాల పై మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సేవాధికారి సంస్థ కార్యదర్శి శ్రీమతి బొనగిరి సౌజన్య హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ను కలిగి ఉండాలన్నారు.ఉచిత న్యాయ సేవల కోసం జిల్లా సేవాధికార సంస్థ పనిచేస్తుందని,ప్రతి ఒక్క విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు,భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అరుగుల అశోక్ అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఉమేష్ దోలె తాసిల్దార్ రాజ్ మోహన్ మండల విద్యాధికారి వెంకట్రావు ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి,రాజేందర్ మురళీధర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్‌లో దారుణం..

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ఓ హాస్టల్లో విద్యార్థినికి నగ్న పూజల పేరిట హాస్టల్ వంట మనిషి వల వేసిన ఘటన మంథని పట్టణంలో సోమవారం రాత్రి కలకలం సృష్టించింది. హాస్టల్లో ఉంటున్న ఓ బాలికకు డబ్బు ఆశ చూపి మహిళ వంట మనిషి నగ్న పూజలకు సహకరించాలని కోరింది. నగ్న పూజలు చేస్తేనే లక్ష్మి కటాక్షిస్తుందని నమ్మించి, వారం రోజుల క్రితం హాస్టల్ వర్కర్ కొందరు పూజలు చేసే వారిని సంప్రదించినట్లు సమాచారం. దీంతో ఆందోళన చెందిన బాలిక హాస్టల్ నుంచి తప్పించుకుని బంధువుల ఇంటికి వెళ్లి వారం రోజులుగా అక్కడే ఉండి, సోమవారం తల్లిదండ్రులు రావడంతో వారికి విషయం మొత్తం తెలిపింది. దీంతో బాలిక బంధువులు, తల్లిదండ్రులు హాస్టల్ కు చేరుకొని వంట మనిషిని నిలదీశారు. ఆమెతో వాగ్వాదానికి దిగడంతో హాస్టల్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులకు సమాచారం అందడంతో మంథని సీఐ రాజు, ఎస్ఐ రమేష్, హాస్టల్ వద్దకు వెళ్ళి విచారణ చేపట్టారు. గత కొంతకాలంగా మంథని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ హాస్టల్లో పేద ఆడపిల్లలకు లక్ష్మి కటాక్షం పేరుతో వ్యభిచారం చేయిస్తున్నారని, ప్రచారం, నిన్నటి సంఘటనతో వెలుగులోకి వచ్చింది. మంథనిలో గత కొన్ని రోజులుగా అక్రమ దందాలపై ఉక్కు పాదం మోపుతున్న పోలీసులు వ్యభిచార దందాను, నిర్వాహకులను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రలోభ పెట్టిన మహిళను అదుపు లోకి తీసుకుని పోలీసుస్టేషన్ కు తరలించారు. బాలిక తల్లిదండ్రులు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో మంథని లో ఈ ఘటన ఒక్కసారిగా సంచలనం సృష్టించింది.

## శ్రీ వేంకటేశ్వర స్వామికి అభిషేకం

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో కొండపై వెలసిన అతి పురాతమైన ఆలయాల్లో ప్రసిద్ధిగాంచిన భక్తులకు కొంగు బంగారమై విరిసిల్లిన శ్రీ వెంకటేశ్వర స్వామికి పవిత్ర కార్తీక మాసమైన మతత్రయ ఏకాదశి పురస్కరించుకుని మంగళవారం అర్చకులు శేషం నవీన్ కుమార్ ఆచారి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఏకాదశి ప్రాముఖ్యం గురించి అర్చకులు శేషం నవీన్‌కుమార్ ఆచార్యులు మాట్లాడుతూ కార్తీక పూర్ణిమ తర్వాత వచ్చే కృష్ణపక్ష ఏకాదశిని ఉత్పన్న ఏకాదశి అంటారని, శ్రీ మహావిష్ణువుకి అత్యంత ప్రీతికరమైన తిథి అన్నారు. కార్యక్రమంలో సుందరగిరి గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## కమిషనరేట్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అడిషినల్ డిసిపి ఏఆర్ అనోక్ జయకుమార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్ జానీమియా, శ్రీధర్‌రెడ్డి, ఇతర అధికారులు, మినిస్టీరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాపక్షం/బోధన్:అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామ వాసులు శివ సాయి పటేల్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం పెంటఖుర్దు గ్రామంలో గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగు జాడల్లో నడవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, రాములు, గోపి, ప్రవీణ్, సుమన్, లక్ష్మణ్ పటేల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండలం జలలం గ్రామంలోఆర్థిక ఇబ్బందులతో ఓ 50సంవత్సరాల వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మీనా సాయిలు(50) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల కారణంతో ఇంట్లోఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచానామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బిసిల హక్కుల కోసం పోరాటం తప్పదు




ప్రజాపక్షం/ దండేపల్లి :బిసిల హక్కుల కోసం పోరాటం తప్పదని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంఠేశ్వర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిసిలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు అందడం లేదని, బిసి హక్కుల సాధన కోసం పోరాటం చేయక తప్పదని అన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా బిసిల బ్రతుకులు మారడం లేదని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బిసిలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఈ నెల 29 న మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవనంలో నిర్వహించే బిసి చైతన్య సభను విజయవంతం చేయాలని, ఈ సభకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారని, జిల్లాలో ని బిసిలు అధిక సంఖ్యలో హాజరు కావలెనని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ళ వెంకటేష్, ఖానాపూర్ ఇంచార్జ్ సదిరి నర్సయ్య, మందమర్రి పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్, మండల ఇంచార్జ్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన వైద్య బృందం

ప్రజాపక్షం/జమ్మికుంట:జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ మలేరియా విభాగం డా. నాగయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రం సిబ్బంది పనితీరును, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు మలేరియా , డెంగీ కేసుల వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 2 డెంగీ కేసుల వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు, సిబ్బంది ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌వో ఆఫీస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్ కుమార్,, జోనల్ మలేరియా ఆఫీస్ ఎంపిహెచ్ఈవో అజయ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ మల్లయ్య, సూపర్‌వైజర్ సదానందం, ఫార్మసిస్ట్ శ్రీధర్, , వైద్య సిబ్బందిలున్నారు.

## గణిత ప్రయోగశాల, గణిత కృత్యములపై శిక్షణ

ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండలం లోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ప్రయోగశాల జిల్లాలోనే ఆదర్శంగా ఉందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు దీనిపై శిక్షణ ఇవ్వనున్నారని డీఈఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు బుధవారం ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న గణిత ప్రయోగశాలలో జిల్లాలోని గణిత ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గణిత ప్రయోగశాల ఏర్పాటు చేయడం దాని నిర్వహణ, వినియోగం, ఉపయోగాలు అలాగే గణితంలో కృత్యధరణా బోధన ఎలా చేయాలి అనే అంశంపై రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ లచే ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రతి కాంప్లెక్స్ నుంచి ఎంపిక చేయబడిన ముగ్గురు గణిత ఉపాధ్యాయులు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకొని తిరిగి వారి వారి కాంప్లెక్స్‌లలో మిగతా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు

## ఉపాధి హామీ పనులు ప్రారంభం



ప్రజాపక్షం/దిల్వార్పూర్ :దిలావర్పూర్ మండలంలోని సిర్గాపూర్,కాల్వా,సాంగ్వి గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా పలు పనులకు డిఆర్డిఓ విజయలక్ష్మి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఓ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులకు నేడు శంకుస్థాపన చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ,ఎంపీఓ గోవర్ధన్,ఏపీవో దివ్య రెడ్డి,ఏపీఎం సులోచన రెడ్డి,ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ప్రజాపక్షం/రామడుగు:ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వన్నారం గ్రామంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ.20 లక్షలతో చేపట్టనున్న నూతన గ్రామపంచాయతీ భవనానికి సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిలో వేగం పెంచడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాబోవు రోజుల్లో వన్నారం , కొక్కెరకుంట గ్రామాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గోపాల్‌రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, మాజీ ఎంపిపి జవ్వాజి హరీష్, వీర్ల నర్సింగరావు, మాజీ ఏఎంసి చైర్మన్ అంజనీ ప్రసాద్, మాజీ సర్పంచ్ కోల రమేష్, మండల పంచాయతీరాజ్ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్ అనిల్ కిరణ్ తహసీల్దార్ వెంకటలక్ష్మి , ఎంపిడివో రాజేశ్వరి తదితరులున్నారు.

# కరీంనగర్ నుంచి వేములవాడకు మహా పాదయాత్ర

ప్రజాపక్షం/ముత్తారం : ఈ నెల 27న కరీంనగర్ నుండి వేములవాడ వరకు తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ముత్తారం మండలం అధ్యక్షులు బండారి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మల్యాల శంకర్, తీర్థాల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు బిర్ల నరేష్, పెట్టాం రవి, తోపాటు తదితరులు పిలుపు నిచ్చారు. మంగళవారం ముత్తారం కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ ఈ నెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పట్టణం లోని అమరవీరుల స్థూపం వద్ద నుండి ఉదయం 11 గంటలకు మహా పాదయాత్ర ప్రారంభమవుతుందని, అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ.గడ్డం వంశీ కృష్ణ నేతృత్వంలో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమనాయకుడు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవలే ముఖ్యమంత్రికి లేఖ రాసారని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ కు ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రతి తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్ పిలుపు మేరకు మండల అధ్యక్షులు బండారి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మల్యాల శంకర్, తీర్థల లక్ష్మయ్య,ఉపాధ్యక్షులు , రవిలక్ష్మి పాల్గొన్నారు.

# హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలి



ప్రజాపక్షం/రామగిరి : భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జి.యం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా ఉద్యోగులందరూ రాజ్యాంగ ప్రవేశికను చదివారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్26 న ఆమోదించబడిన సందర్భంగా 2015 నుండి ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. 1950, జనవరి 26 నుండి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చారన్నారు.భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించి, రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని మనం మరిచిపోలేమన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని గ్రహించి, హక్కుల కోసమే కాకుండా, బాధ్యతలను కూడా తెలుసుకొని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి జి.శ్రీనివాసరావు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, పి.రాజారెడ్డి, బి.సుదర్శనం, కె.ఐలయ్య, బి.వి.సత్యనారాయణ, ఆర్.రాజేశ్వరి, అధికారులు కోల శ్రీనివాస్, గుర్రం శ్రీహరి, సునీల్ ప్రసాద్, రాజేశం, మతీన్ హుస్సేన్, విక్రమ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగమే దేశానికి దిక్సూచి..

తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ హైదర్..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :నిర్మల్ పట్టణంలోని సమాచార హక్కు రక్షణ చట్టం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.అంబేద్కర్ ఫోటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం మన రాజ్యాంగం అని ఇట్టి రాజ్యాంగం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో కష్టపడి తన జీవితాన్ని త్యాగం చేసి తన కుటుంబాన్ని కోల్పోయి నిర్విరామంగా రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగాన్ని దేశానికి అందించారని అట్టి రాజ్యాంగం తోనే దేశం ముందుకు సాగుతుందని అదేవిధంగా భారత పౌరులందరూ రాజ్యాంగాన్ని దిక్సూచిగా భావించి రాజ్యాంగానికి కట్టుబడి ముందుకు సాగాలని నాడు 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించిన సందర్భంగా మనం ప్రతి సంవత్సరం నవంబర్ 26 నాడున రాజ్యాంగ దివస్ ని జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్,వైస్ ప్రెసిడెంట్ సోఫీ మహమ్మద్,జబీర్ సామాజిక కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌పై రైతుల ఫిర్యాదు

ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామ శివారులో పంట పొలాలకు వెళ్లే దారిని గ్రావెల్‌తో పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఎడపల్లి ఎమ్మార్వో ధన్వాల్ కార్యాలయంలో సమయానికి అందుబాటులో ఉండటం లేదని, ఎన్ఎస్ఎఫ్ భూములు రిజిస్ట్రేషన్ నిలిపి వేసినా రిజిస్ట్రేషన్ చేస్తున్నారంటూ స్థానిక రైతులు ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ ఎక్కడా అంటూ అడగగా అందుబాటులో లేడని రైతులు తెలిపారు. వెంటనే తహసీల్దార్ తనను కలవాలని ఆదేశించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/నేరడిగొండ :నేరడిగొండ మండలంలోని రాజుర లో నూతన గ్రామ పంచాయతీ భవనం,అంగన్వాడి పాఠశాల,వాంకిడి గ్రామం వరకు సెంట్రల్ లైటింగ్ తో రోడ్డు పనులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,భూమి పూజ చేశారు.అనంతరం జగదాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండలంలోని ఉన్నతాధికారులతో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రజా పాలన విజయాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కొక్కటిగా అన్ని పనులను అభివృద్ధి పరుచుకుంటూ ముందుకెళ్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉన్నత అధికారులు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఆర్‌జెడి

ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ మోడల్‌స్కూల్‌ను ఆర్జేడీ సత్యనారాయణ మంగళవారం మోడల్‌స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, చదువుతోనే మంచి భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులు పరిశీలించి విద్యార్థులు చేస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పాఠశాలలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ కార్తీక సంధ్యతో సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల విద్యాశాఖ అధికారులు , అమర్‌సింగ్ లున్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీ

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :మండలంలోని తూంపల్లి పాఠశాలకు చెందిన బైకన్ జశ్విత జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ నగేష్ తెలిపారు. ఈనెల 10న తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రైల్వే గ్రౌండ్స్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ గర్ల్స్ ఎంపిక పోటీలలో మంచి ప్రతిభ కనబర్చి నేషనల్ క్యాంప్‌కు ఎంపికై ఆ క్యాంప్‌లో మంచి ప్రతిభ కనబర్చి నేషనల్ జట్టుకు ఎంపికైందని తెలిపారు. గర్ల్స్ జాతీయ స్థాయి పోటీలు హైదరాబాద్‌లోని రైల్వే గ్రౌండ్స్‌లో ఈనెల 27 నుండి 30 వరకు జరగనున్నాయని తెలిపారు. జాతీయస్థాయి జట్టుకు ఎంపిక కావటంతో జశ్వితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇన్‌చార్జి ఎంఈఓ రాములు, ఉపాధ్యాయ బృందం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాకీ సంఘం అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి అభినందించారు

## ప్రజాపాలన విజయోత్సవాలు..



ప్రజాపక్షం/ముధోల్ :కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయినందున మండలంలోని పలు గ్రామాలలో ఎంపీడీఓ ఆధ్వర్యంలోప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు చేపట్టారు .మంగళవారం మండలంలోని తరోడా,ఎడబిడ్,మచకల్ గ్రా మాల్లో ఉపాధిహామీ పథకంలో భాగంగా పలు అభివృద్ధి పనులను చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ శివకుమార్ మాట్లాడుతూ అర్హులైన వారు ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు.ఉపాధిహామీ పథకంలో భాగంగా కంపోస్ట్ పిట్,అజోళ్ల పిట్,సమీకృత వ్యవసాయంలోని క్యాటిల్ షెడ్,ఫిష్ పాండ్,అదేవిధంగా మండలంలోని ఎడబిడ్ గ్రామంలో 3 లక్షల రూపాయల పోర్టీ ఫారం పనుల భూమిపూజ చేసి ప్రారంభించడం జరిగిందన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగారెడ్డి,ఎపిఎం గురుచరణ్,ఏపిఓ శిరీష,టెక్నీకల్ అసిస్టెంట్ లు ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు

# నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## ఎస్పీ అశోక్ కుమార్




**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగాతనిఖీ చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. జగిత్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మంగళవారం రోజున వార్షిక తనిఖీ లో భాగంగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు.

**సిబ్బందికి పలు సూచనలు చేసిన ఎస్పి :** ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ a అవరణంలో 5ఎస్ అమలు చేసిన తీ రును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్ క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు.

**నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.** స్టేషన్ వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలి : ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, సి.ఐ కృష్ణ రెడ్డి , ఎస్సైలు సుధాకర్ దత్తాత్రి , కుమారస్వామి , సతీష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేపర్ బ్యాలెట్ విధానం కొట్టివేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** ః భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని పునఃప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు మంగళవారం కొట్టివేసిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటిషనర్ డాక్టర్ కౌల్ చేసిన దాదనలను న్యాయస్థానం తిరస్కరించిందన్నారు. పిటిషన్‌ను తిరస్కరించిన సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసిందని ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందన్నారు. పిటిషనల్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని, ఎన్నికల్లో ఈవీఎంల వ్యవస్థతో రాజకీయ పార్టీలకు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పిబి.వరాలేలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసిందని కలెక్టర్ తెలిపారు

# ఇవిఎంలు ట్యాంపరింగ్ చేయబడవు

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ః**ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఇవిఎం ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఇవిఎంల విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు.

# సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి..

**ప్రజాపక్షం/ ముధోల్ ః**బిజెపి పార్టీ క్రీయాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ పదాధికారులను సూచించారు.మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఃబిజెపి పార్టీ బలోపేతంలో భాగంగా గ్రామ గ్రామాన క్రీయాశీల సభ్యత్వ నమోదు చేపటి ప్రజలోకి వెళాలని ఆదేశించారు.రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు.విబేధాలను వీడి అందరు ఒక్కటై పార్టీ పటిష్టతకు నిబద్ధతో పని చేయాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోరి పోతన్న,నాయకులు సా యిరాం ఆయా గ్రామాల నాయకులు పా ల్గొన్నారు.

# దేశిదారు పట్టివేత..

**ప్రజాపక్షం/బైంసా** ఃబైంసా పట్టణంలో పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ సిబ్బంది మంగళవారం రైడ్ నిర్వహించారు.మూడు బాక్సులు మహారాష్ట్ర దేశి దారు పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై నిర్మల పాటిల్ మాట్లాడుతూ పట్టణంలోని కిసాన్ గల్లిలో గల ప్రభుత్వ బాలికల పాఠశాల వెనకాల గల పోదల్లో మహారాష్ట్ర దేశి దారు బాటిల్స్ ఉంచి గుట్టుగా వ్యాపారం కొనసాగిస్తున్నారు.పక్క సమాచారం మేరకు తమ ఎక్సైజ్ శాఖ సిబ్బందితో రైడ్ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.నిందితులను అదపులో తీసుకొని విచారణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః**ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇల్లందకుంట మండలం కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల గ్రామాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి వడ్లకొండ అనిల్ కుమార్ బృందం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి కోమల, మహదేవుని శ్రీధర్, ఎర్ర సురేష్, తిరుపతి, ఎండి ఆసియా, పోతరవేణి పద్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్లుపైనే వంటావార్పు...సామూహిక భోజనాలు..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్** ఃఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ జాతీయ రహదారి మార్గంలోని దిలావార్‌పూర్ బస్టాండ్ సమీపంలోని ఆందోళనకారులు చేపట్టిన రాస్తారోకో కొనసాగుతుంది.ఉదయం వేళ ప్రారంభం అయిన రాస్తారోకో సాయంత్రం వేళలోను కొనసాగుతుంది.వాహనాలన రాకపోకలను పూర్తి స్థాయిలో అడ్డగించిన ఆందోళనకారులు,అందోళనలతో హడలెత్తిస్తున్నారు.మధ్యాహ్నం వేళ నుండి జాతీయ రహదారిపైనే వంటావార్పు నిర్వహిస్తూ,సామూహిక భోజనాలు చేపట్టారు.జిల్లా కలెక్టర్ ఆందోళన స్థలానికి చేరుకొని స్పష్టమైన సమాదానం ఇచ్చేంత వరకు రాస్తారోకో కొనసాగిస్తామని పరిశ్రమను వ్యతిరేకిస్తున్న రెండు గ్రామాల ప్రజలు వెల్లడించారు.ప్రభుత్వ అధికారులు,పోలీసు అధికారులు ఆందోళనకారులను సముదాయించేందుకు విశ్వప్రయత్నాలు చేపడుతున్నప్పటికి వారు ఎంత మాత్రం తగ్గడం లేదు.రాస్తారోకోతో ప్రయాణికులు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారు.నిత్యం రాకపోకలు చేపట్టే ఉద్యోగస్తులు,వ్యాపారస్తులు అగచాట్లకు పాలవుతున్నారు.వాహనాల దారి మల్లింపు చేపట్టి కుంటాల మండలం మీదుగా నిర్మల్ కు రాకపోకలు చేపట్టినప్పటికి అంతగా ఫలితం కనబడలేదు

# పొట్టి శ్రీరాములు విగ్రహానికి అడ్డంగా ఉన్న బోర్డును తొలగించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**కరీంనగర్ పట్టణంలోని టెలిఫోన్ ఆఫీస్ చౌరస్తాలో గల పొట్టి శ్రీరాములు ఐలాండ్ సర్కిల్‌లో మెప్మా డిపార్ట్‌మెంట్ చిరునామా పేరిట ఏర్పాటు చేసిన బోర్డుపై పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు మంగళవారం కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేవారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి రోజులలో కార్యక్రమాలు నిర్వహించడానికి అక్కడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన బోర్డు అడ్డంకిగా ఉందన్నారు. విగ్రహం కనిపించడం లేదని, వెంటనే బోర్డును తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన వారిలో కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, కోశాధికారి సుద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్, యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయికృష్ణ, చిట్టుమల్ల రాహుల్, యాంసాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పదేళ్ల పాలన స్వర్ణయుగం

## జిల్లా అధ్యక్షులు జీవన్‌రెడ్డి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** ఃరాష్ట్ర సాధన కోసం చేపట్టిన కేసీఆర్ దీక్షాదివాస్ చారిత్రక ఘట్టం ప్రజల చేతిలో తిరుగు లేని బ్రహ్మాస్త్రమని కేసీఆర్ పదేళ్ల పాలన ఒక స్వర్ణయుగం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. 29న చేపట్టనున్న దీక్షాదివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయటంలో భాగంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సన్నాహాక సమావేశంలో ఫారుక్ హుస్సేన్, వేముల ప్రశాంత్‌రెడ్డి, బిగాల గణేష్‌గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, విఠల్‌రావు, రాజారాం యాదవ్, రాంకిషన్‌రావు విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బాజిరెడ్డి జగన్, లక్ష్మి నర్సయ్య, రమాకాంత్, పాల్గొన్నారు.

# 29న తెలంగాణ దీక్షా దివస్



**ప్రజాపక్షం/మంచిర్యాల బ్యూరో :** తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపుతిప్పి స్వరాష్ట్రం సాధించునేందుకు 2009 నవంబర్ 29న కేసిఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరోసారి గుర్తు చేసుకుంటు బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్‌కు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులతో జిల్లా స్థాయి సన్నాహక సమావేశంకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దీక్షా దివస్ కార్యక్రమం జిల్లా ఇంచార్జి తుల ఉమ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలతో పాటు మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుపై సన్నద్ధత సమావేశం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** ఃజిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా సైన్స్ అధికారి,మండల విద్యాధికారులు జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త లతో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు పై సన్నద్ధం పై జిల్లా విద్యాశాఖధికారి రామారావు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లాలోని అన్నీ మండలాల నుండి దాదాపు 500లకు పైగా ప్రదర్శనలు వస్తాయని తెలిపారు.దీనిని నిర్వహణ కోసం నిర్వహణ తేదీలు,స్థల నిర్ణయం,విద్యార్థుల సంఖ్య,వివిధ కమిటీల ఏర్పాటు,ఆర్థిక అవసరాలు,భోజన వసతి బస ఏర్పాటు రవాణా సౌకర్యం,సాంస్కృతిక కార్యక్రమాలు న్యాయ నిర్ణేతలు,మెమెంటోలు,సర్టిఫికెట్ లు మొదలగు అన్నీ అంశాలను అందరితో కలిసి సమీక్షించారు.అందరూ సమన్వయంతో ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల సహాయ కమీషనర్ పద్మ,సమన్వయకర్తలు,మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌డిఒని నిర్బంధించిన గ్రామస్తులు..



**ప్రజాపక్షం/దిలావర్పూర్** ఃదిలావర్పూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని దిలావర్పూర్ మండల ప్రజలు రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్నారు.విషయం తెలుసుకున్న ఆర్డీవో రత్నకళ్యాణి నచ్చజెప్పడానికి రాగా కలెక్టర్ వచ్చేవరకు పంపించేది లేదంటూ ఆర్డీవో రతకళ్యాణిని తన వాహనంలో గత 5 గంటలుగా నిర్బంధించి రోడ్డుపై బైఘాయించారు.

# ఎంఆర్‌పిఎస్ గ్రామశాఖ కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/రామడుగుః**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనిల్ ఆదేశాల మేరకు మండల ఇంచార్జి కొత్తూరి రాజయ్య ఆద్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామడుగు జగన్, ఉపాధ్యక్షులుగా జయంత్, అనిల్, సూరజ్, ప్రధాన కార్యదర్శిగా అశోక్ ,రాజయ్య, సాగర్ తదితరులు ఎన్నికయ్యారు. రాబోయే రోజుల్లో బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## మందుబాబులకు జరిమానా

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికీ మూడు రోజులు పెద్దపల్లి జిల్లా కోర్టు లో క్లీనింగ్ పనులు చేయాలని శిక్ష విధించినట్లు పెద్ద పల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ తెలి పారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి ఎన్.మంజుల శిక్షలను ఖరారు చేశారు. శుక్రవారం వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 13 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి 13 మందికి 14,500/ రూపాయల జరిమానా, అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తా నాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన మామిడి రమేష్ , పెద్దపల్లి కి చెందిన పంకజ్ అను వ్యక్తులకు రూ.500/ రూపాయల జరిమానా తో పాటు సామా జిక సేవలో భాగంగా మూడు రోజుల పాటు జిల్లా కోర్ట్ పెద్దపల్లి లో క్లీనింగ్ పనులు చేయాలని తీర్పునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠి నంగా వ్యవహరించాలని ట్రాఫిక్ పోలీసు లకు సూచించారు.

## విద్యుత్ చౌర్యంపై అధికారుల విచారణ

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:అంబే ద్కర్ స్టేడియంలో ఆర్చరీ కోచింగ్ కోసం కరెంటు చౌర్యంపై కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్‌లకు ఏబివిపీ జిల్లా కార్య దర్శి బండారి శేఖర్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కరెంటు చౌర్యంపై విద్యుత్ అధికారులు డిఈ వెంక టేశ్వర్లు, ఏఈ గఫూర్‌లు మంగళవారం అంబేద్కర్ స్టేడియంలో విచారణ చేప ట్టారు. విద్యుత్ చౌర్యం జరిగినట్లు గుర్తిం చారు. అయితే అధికారులు రాకముందే డివైఎస్‌వో స్ట్రీట్ లైట్ స్థంబానికి ఉన్న వైర్‌ను తొలగించినట్లు గుర్తించి ఇండోర్ స్టేడియం కిటికీలలో పెట్టడం సిగ్గు చేటని బండారి శేఖర్ విమర్శించారు. మున్సిపల్ స్ట్రీట్ లైట్ కరెంటు చౌర్యం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ పత్తి రైతుల కో కన్వీనర్‌గా రాము

ప్రజాపక్షం/జమ్మికుంట:వరంగల్ రైతు సంఘం కార్యాలయంలో సోమవారం జరి గిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్‌గా కరీంనగర్ జిల్లాకు చెందిన చెల్పూరి రామును ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర ఉపాధ్య క్షుడు మూడ్ శోభన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెల్పూరి రాము మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, మూడ్ శోభన్‌లతో పాటు వివిధ జిల్లాల పత్తి రైతులకు ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పత్తి క్వింటా లుకు రూ.7521 కనీస మద్దతు ధరను అమలు చేయాని, బోనస్‌గా రూ.475 చెల్లించాలని, రైతు భరోసా అమలు చేయా లని, పెండింగ్‌లో ఉన్న రుణమాఫీని జమ చేసేంత వరకు రైతుల పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రైతాంగ పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు చర్యలు



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :ఆ స్పిరేషనల్ జిల్లా కార్యకలాపా లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి కేంద్ర ప్రభారి రజత్ కుమార్ సైని అస్పిరేషనల్ జిల్లా కార్యకలాపాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ తో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అస్పిరేషనల్ జిల్లా బ్లాక్ క్రింద కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లా వ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలోని గిరిజన పాఠశా లల్లో అదనపు గదులు, నిర్మాణం కొరకు చర్యలు తీసుకుం టున్నామని, అంగన్ వాడి భవనాల నిర్మాణం, గిరిజన గురుకులాలలో, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు చలి తీవ్రత దృష్ట్యా వేడి నీటిని అందించేందుకు గీజర్స్ ఏర్పా టుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. గిరిజన గ్రామా లలో మిషన్ భగీరథ పథకం ద్వారా అన్ని గ్రామాల్లో శుద్ధ జలం కోసం ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, వ్యాధు లకు గురైన వారిని ఆసుపత్రికి తర లించేందుకు వెంటిలేటర్ తో కూడిన అంబులెన్స్ ఏర్పా టుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని కాగజ్ నగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మి నారాయణ, అద నపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సంపూర్ణత అభియాన్ జిల్లా సమన్వయకర్త మణివేలు సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తాం

### చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం



ప్రజాపక్షం/చొప్పదండి:చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని , ఎడ్యుకేషన్, ఇరిగేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవం సంధర్బంగా చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామంలో రూ.20 లక్షల రూపాయలతో అంత ర్గత సిసి రోడ్లు నిర్మాణం మొత్తం 40 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చాకుంట గ్రామంలో అన్ని అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. చొప్పదండిని మోడల్ నియోజకవ ర్గంగా మారుస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి గ్యారంటీని తమ ప్రభుత్వం అమలు చేస్తున్నద న్నారు. రైతులకు మేలు చేసే అన్ని చర్యలు చేపట్టిందని తెలి పారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ చాకుంట గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు విలువైన పనులను ప్రారంభించామన్నారు. గ్రామంలో ఇంకా ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంజూరుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా చాకుంట గ్రామ రైతు పొలం వద్ద షెడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. ఉత్తమ రైతు సత్యనారా యణరెడ్డిని ఉపాధిహామీ కూలీని సత్కరించారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పురం రాజేశం, పెరమాండ్ల గంగయ్య, నిజాంపురం చందు, మునిగాల సుధాకర్ గౌడ్, కొట్టె అశోక్, కడారి శంకర్, ముద్దసాని రంగన్న , నూనె శేఖర్, ఆకుల సురేష్‌లున్నారు.

## ఆధ్యాత్మిక భావన సమాజహితాన్ని కోరుకుంటుంది

### పి.సుగుణాకర్‌రావు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ గాంధీ రోడ్‌లోని టిటిడి కళ్యాణమండపం ఆవరణలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవాన్ని వైభ వంగా నిర్వహించారు. వేద మంత్రోత్సవాలతో భక్తి పాట లతో టిటిడి ప్రాంగణం మారు మ్రోగింది. వేలాది భక్తులు దైవస్మరణతో దీపాలను వెలిగించారు. ఈ సందర్బంగా బిజెపి నాయకులు పి.సుగుణాకర్‌రావు మాట్లాడుతూ భక్తి భావన, ఆధ్యాత్మికత మానవున్ని చక్కటి మార్గంలో నడిపి స్తుందని, దైవచింతనతో సమాజహితం కొరకు పాటుపడ తారని, అలాంటి భక్తి భావనను పెంపొందించాలనే ఉద్దే శ్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలి పారు. దేశంలో ప్రజాస్వామ్య విలువుల , శాంతిభద్రతలు ఉండడానికి ప్రధాన కారణం సమాజంలో తరతరాల నుంచి వస్తున్న ఆచారాలు , సాంప్రదాయాలు దోహదం చేస్తు న్నాయన్నారు. మానవులు తన కుటుంబంతో , సాటి వ్యక్తు లతో, ప్రకృతిలో ఎలా జీవించాలనే అనేక విషయాలు మన పూర్వీకులు మనకు వారసత్వంగా తెలుపుతూ వస్తున్నా రని, అందుకే మన దేశం ప్రపంచ దేశాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని తెలిపారు. సమాజం, దేశం సమై క్యంగా సంక్షేమ దిశలో పయనించుటకు మనలో ఉన్న ఆధ్యాత్మిక భావన కారణమన్నారు. మహేశ్వర శర్మ మాట్లాడుతు కార్తీక మాసం ఎంతో విశిష్టమైనదని, శివకేశ వులు ఇరువురిని ఈ మాసంలో పూజిస్తారని, అలాగే దీపా రాధాన ఉద్దేశం కేవలం చీకటిని తొలగించుట మాత్రమే కాదని, మనలోని సమాజంలోని చెడును తొలగించి మంచిని పెంపొందించడమే లక్ష్యమన్నారు. కార్యక్ర మంలో గంప జగన్, హరికుమార్ గౌడ్, మహిపాల్, భాగ్య, తాడూరి బ్రహ్మం నరహరి, పిట్ల స్వామి, రమేష్, జెడి భగవాన్, మిరాయల్‌కర్ ఆనంద్, తదితరులున్నారు.

## గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



ప్రజాపక్షం/ఎడపల్లి:ఎడపల్లి మండలంలో బాపు నగర్ గ్రామ శివారులో రైతుల పంట పొలాల్లోకి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే ఎమ్మెస్సీ ఫారం గ్రామంలో మూడు లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ మేరకు ఈజీఎస్ నిధుల కింద రూ. ఏడు లక్షలతో చేపట్టే గ్రావెల్ రోడ్డును ప్రభుత్వం మంజూరు చేసిందని, దీంతో పంటపొలాల్లోకి వెళ్లేందుకు రైతులకు సౌకర్యవం తంగా ఉంటుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేప సిన పనులే తప్ప పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసేం దేమి లేదన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించేందుకు సన్నాహాలు చేస్తుందని రైతులు పంటమార్పిడిలో భాగంగా వరికి బదులు చెరుకును పండించాలని అన్నారు. భూసారం పెర గాలంటే పంట మార్పిడి పద్ధతి పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాహెర్ బిన్ హందాన్, అంతి రెడ్డి, రాజిరెడ్డి, పులి శ్రీనివాస్, రాంమోహన్, లింగం రాధా కిషన్ గౌడ్, ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, విజయ్ కుమార్, పీఆర్ డీఈ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగం గురించి ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలి



ప్రజాపక్షం/నిజాంసాగర్: రాజ్యాంగం గురించి ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్‌సాంగ్వాన్ అన్నారు. రాజ్యాంగ దినోతసవం సందర్భంగా నిజాంసాగర్‌లోని జవహర్ నవోదయా విద్యాలయంలో మంగళవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ కమిటీలో ఉండి రాజ్యాంగాన్ని రచించా రని, విద్యార్థి దశ నుండే రాజ్యాంగం గురించిన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు విద్యార్థులతో ప్రిన్సిపాల్ ఎం.సత్యవతి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నవోదయా విద్యాలయంలో సమగ్ర సర్వే డేటా ఎంట్రీని పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. తప్పులు లేకుండా ఎంట్రీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ప ంచాయతీ అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ భిక్ష పతి, ఎంపీడీఓ గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నుండి వేములవాడకు బస్సు సర్వీసు ప్రారంభం

ప్రజాపక్షం /బాన్సువాడ :బాన్సువాడ ప్రాంత ప్రజలకు ప్రయా ణీకులకు కార్తీక మాసం పురస్కరించుకొని బాన్సువాడ ఆర్‌టిసి బస్టాండ్ నుండి వేములవాడకు ప్రతిరోజు ఉదయం 6.30 గంట లకు బస్సు సర్వీసును ఈనెల 30వ తేదీ వరకు నడపనున్నట్లు డిపో మేనేజర్ సరిత దేవి ఒక ప్రకటనలో తెలిపారు. వేముల వాడ నుండి మధ్యాహ్నం 2.15 గంటలకు బాన్సువాడకు బస్సు సర్వీసు అందుబాటులో ఉంటుందని ప్రయాణికులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

## పలు పార్టీల నాయకులతో సమావేశం



ప్రజాపక్షం / గొల్లపల్లి : జగిత్యాల జిల్లాలోని గొల్ల పల్లి మండల ప్రజాపరి షత్ కార్యాలయంలో మంగళవారం రోజున ఎంపిడిఓ రామ్ రెడ్డి ఆధ్వ ర్యంలో స్థానిక సార్వత్రిక ఎన్నికల ఓటర్ లిస్టులు గురించి పలు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు తయారు చేసిన ఓటర్ల జాబితాలకు అదనంగా సప్లమెంటరీ ఓటర్ లిస్టు వచ్చినందున ఓటర్లను వారి వారి గ్రామాలలోని సంబంధిత వార్డులకు మ్యాప్ చేయడం జరిగిం దని పొలిటికల్ పార్టీల నాయకులతో మాట్లాడి వారికి వివరాలు తెలియపర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లం రమేష్, ఒరగంటి భార్గవరాం, సాంబారి సంతోష్, తిరు పతి, మద్ది హన్మండ్లు పాల్గొన్నారు.

## వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతల బహుమతులు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకుని ఢిల్లీ డిఫెన్స్ కాలేజీలో యువతరం యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా జిల్లా యువ జన అధికారి వెంకట రాంబాబు హాజరై మాట్లాడారు. విద్యార్థు లందరూ భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలుసుకుని బాధ్యత కలిగిన పౌరులుగా మెలగాలన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొత్త సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, యువజన సంఘాల నా యకులు తొర్తి శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులున్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు















**ప్రజాపక్షం/బోథ్:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బోథ్ గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ జి.సంగీత అంబేద్కర్ ఫోటోకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం మన రాజ్యాంగం అని రాజ్యాంగాన్ని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో కష్టపడి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రాజ్యాంగాన్ని దేశానికి అందించారని అన్నారు. రాజ్యాంగం ప్రాముఖ్యత వాటి హక్కులు అధికరణలు గురించి విద్యార్థులకు వివరించారు.

**ఎడపలి:**రాజ్యాంగం ఆమోదం పొంది 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఎడపల్లి మండలంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ మేరకు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు పటిష్ట భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలకు రాజ్యంగమే బలమని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి సమాన హక్కులు కల్పిస్తూ జాతీయ ఐక్యత, సమగ్రతకు పెద్దపీట వేస్తుందన్నారు. దేశ అభివృద్ధిలో రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని స్మరించుకుంటూ ఈ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని, రాజ్యాంగం అంటే కేవలం ప్రదర్శించే పుస్తకం కాదని, అందులోని విషయాలను పూర్తి భక్తితో పాటించడం అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనారు.

**నిజామాబాద్ అర్బన్ :** రాజ్యాంగ దినోత్సవంగా దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకున్న సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలు రాజ్యాంగ దినోత్సవంను నిర్వహించారు. టియులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు న్యాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ జడ్జీ పద్మావతి, ప్రిన్సిపాల్ కె.ప్రసన్నరాణి, నాగజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ అర్బన్ :**భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ 1947 లో స్వాతంత్ర్యం లభించిన రెండేళ్ల తర్వాత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 నాటి రాజ్యాంగ పరిషత్ ఆమోదించి స్వీకరించారు. అనంతరం 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, లక్ష్మీ నారాయణ, స్వామియాదవ్, నారాయణయాదవ్, బద్దం కిషన్, సందీప్, కిషోర్, రాజు, సంజీవ్, బాలకృష్ణ, మధు, మల్లేష్యాదవ్, శంకర్, వీరేందర్, సుధీర్, నరేష్ పాల్గొన్నారు.

**నిజామాబాద్ అర్బన్ :**75వ రాజ్యాంగ ప్రవేశిక సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్క్వార్టర్స్లో ఇన్చార్జి సీపీ సిహెచ్.సింధుశర్మ ఐపిఎస్ ఆదేశానుసారం అదనపు డీసీపీ (అడ్మిన్) కోటేశ్వర్రావు, అదనపు డీసీపీ (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, (ఎఆర్) శంకర్నాయక్లు రాజ్యాంగ ప్రవేశిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాగయ్య, శంకర్, వనజరాణి, సతీష్కుమార్, తిరుపతి, శ్రీనివాస్, శ్రీపాల్, శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

**మెట్ పల్లి :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మెట్ పల్లి మండలం వేంపేట్ గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండలం అధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణి చేసారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిగొప్ప రాజ్యాంగం మనది, రాజ్యాంగ నిర్మాత డా,, బి.ఆర్. అంబేద్కర్,అందరికి సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేంపేట్ శాఖ అధ్యక్షులు గన్యారపు శ్రీనివాస్, కోశాధికారి మ్యాదరి శివాగ్ని, ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

**గంగాధర:**గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసన కృషిని స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగంగా కొనియాడబడుతోందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని రాజ్యాంగం సూచించిందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పివో ఎల్.సురేష్, సీనియర్ అధ్యాపకులు పి.గోపాల్, అధ్యాపకులు జె.ఇందూర, పి.ఇందిరా, రాజమహేందర్, రాజు, మహేశ్వర్, రాధాకృష్ణ రాజు, దీప ఆఫీసు సిబ్బంది, విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. కార్యాలయము నందు రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా (ప్రతిజ్ఞ)నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క మౌళిక స్వరూపము, ప్రాముఖ్యతను వివరించారు. భారత దేశ పౌరులందరూ హక్కులతో పాటు విధిగా బాధ్యతలను కూడా పాటిస్తూ దేశ సమగ్రతను పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, కౌన్సిలర్లు మల్లయ్య, మహేష్, మేనేజర్ స్వామి, రెవెన్యూ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్ టి :**మండలం లోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రజా పాలన విజయోత్సవం, భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ, ప్రత్యేకాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీలో 2024 25కు సంబందించి ఎక్కువ పని దినాలు పని చేసిన కూలీ రమేష్, గ్రామ పంచాయతీ (ఎమ్పిడబ్ల్యూ) కార్మికుడు నగేష్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ చంద్రయ్య, ఇసి నగేష్, టిఎ శ్రీనివాస్, ఎఫ్ఎ దేవయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**దండేపల్లి :**దండేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో మంగళవారం రాజ్యాంగం దినోత్సవ కార్యక్రమన్ని అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కన్వీనర్ కొల్లూరి రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం విలువలు అందులో పొందుపార్చిన ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, లౌకికత్వ, భిన్నత్త్వంలో ఏకత్వంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు ఆరెపల్లి రమేష్, అంబేద్కర్ సంఘము మండల కార్యదర్శి దుట సాయికుమార్, యూత్ అధ్యక్షులు అట్కాపురం ప్రశాంత్, వినయ్ రాజ్, అంజి, కళాశాల ప్రిన్సిపాల్ శోభా, కళాశాల సిబ్బంది భీమయ్య, నగేష్, దిలీప్, స్వామి, శ్రీనివాసశేఖర్, వెంకటేశ్వర్లు రావు, వెంకటస్వామి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**మందమర్రి :**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిఎం జి. దేవేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తయ్యాయని, భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవాన్ని హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్ అనే ప్రచార లైన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివైపిఎం కార్యాలయ సిబ్బందిచే రాజ్యాంగ ప్రవేశిక ను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఎఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఒ ఎఐ ట్రెజరర్ సుధారాణి, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, డివైపిఎం ఎండి. ఆసిఫ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కుంటాల:**రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలోని సృజన విద్య నిలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి,పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.ప్రిన్సిపల కొత్తకాపు గంగన్న మాట్లాడుతూ.అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు యువత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

**లోకేశ్వరం :**75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గౌతమ్ రామకృష్ణ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రమేష్ విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కల్పించినటువంటిఒ హక్కులు,రిజర్వేషన్లు స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం సౌభ్రతత్వం లాంటి విషయాలను పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏం.చిన్నయ్య,వినోద్ విట్టల్ ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.













## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పె షాలిటి ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు, బిజెపి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతీ మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ బీమా చెక్కు పంపిణీ..

**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రానికి చెందిన పల్సి సుధాకర్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పాలసీ కట్టి ఉన్నాడు.దురదృష్టవశాత్తు పాలసీ చెల్లించిన నెలల్లో అనారోగ్య రీత్యా మృతి చెందటం జరిగింది.దానికి గాను నామినీ అయన పల్సి రేఖ కు మంగళవారం 4,24,500 రూపాయల చెక్కును తానూర్ ఎస్సై రమేష్,చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న,స్థానిక సర్పంచ్లు,స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాల్,పంచాయతి కార్యదర్శి జాలం సింగ్,శ్రీరామ్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ఎ.జి.ఎం.సి సతీష్ కుమార్,డి.ఎం.ఎ రాకేష్,బ్రాంచ్ మేనేజర్ కె.రవి,అసిస్టెంట్ మేనేజర్ ఆర్.రాజు,సిబ్బంది,డెవలప్ మెంట్ ఆఫీసర్ పండరి,గార్గోల్ నరేష్,సేల్స్ ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.